

# అల్లరి

ALLARI

## చెప్పుకోండి

- పండ్లున్నా నోరు లేనిది?

  **- రంపం**


- ఎనిమిది ఎముకలు! తట్టెడు పేగులు?

  **- నులకమంచం**

- ఇంట్లో మొగ్గ.. బయట పువ్వు?

  **- గొడుగు.**

## పెద్దల మాట



**మీరు** పుట్టేటప్పుడు ఏమీ తీసుకురారు. కానీ, చనిపోయేటప్పుడు ఒక పేరుతో చనిపోతారు. కాబట్టి ఈ పేరు అనేది ఒక పదంగా ఉండకూడదు. చరిత్రలో నిలిచిపోయేలా ఉండాలి!

**- చాణక్యుడు**

## రంగులేయండి

**చుక్కల ఆధారంగా బొమ్మ గీసి, రంగులు వేయండి.**






# తొవ్వ జూపుడు

హిందీ కథ

... పత్తిపాక మోహన్

**నస్రుద్దిన్** దినామూ గాడిది మీదనే తిరిగెటోడు. మదరసకు వోయినా, మార్కెటుకు, షాదీకి, నవాబుతనానికి.. గిట్ల ఏడికి వోయినా గాడిది మీదనే! ఈతాప మదరసల మాలెస్క మంది కొత్త పొలగాండ్లు షరీకయ్యిండ్లు. ఆల్లకు గాడిది మీద తిర్రమర్ర గూసున్న నస్రుద్దిన్ గనిపిచ్చిండు. అట్ల ఎన్కకు మొకం బెట్టి ఎందుగ్గూసున్నడో ఆళ్లకు ఎంతకూ సమజ్‌గాలే! ఉండవట్టలేక ఒక పిల్లగాడు.. ''గట్లెందుకు గూసున్నవు?'' అంట అడిగిండు. దానికి నస్రుద్దిన్.. ''ఇగో! .. నేను గాడిది మీద గూసొని ముందట్కి సూత్తె.. నా ఈపు మీకు గనవడ్తది. అది మంచిది గాదుల్ల. మీకు ఎన్ను సూపిచ్చినట్టు అయితది. పోనీ, మీరు నా ముంగటికెల్లి పోవుకుంట నాదిక్కు తిరిగి నడుత్తె.. డామ్మని వడ్డా వడుతరు. అదే నేను ఎన్కకు తిరిగి మీదిక్కు జూత్తె.. మీరు నా దిక్కు సూసుకుంట తొవ్వ జూయించినట్టు అయితది!'' అంట జెప్పిండు.. గడ్డం నిమురుకుంట!



## మీకు తెలుసా?



**పండ్లలో** రారాజు అంటే.. మామిడిపండే. వీటి రుచి, రంగు, ఆకారాలను బట్టి.. ఎన్నో రకాలు ఉన్నాయి. అయితే, నైజీరియాలో పండే ఒకరకం మామిడి పండు పేరు 'కిరోసిన్'. ఈ పండు తినేటప్పుడు కొద్దిగా కిరోసిన్ వాసన వస్తుందట. అందుకే, దీనికి 'కిరోసిన్' అని పేరు పెట్టారట.

## టంగ్ ట్విస్టర్స్



We surely shall see the sun shine soon

## అమర్చండి



O E T O K N O B

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | |

**బొమ్మ ఆధారంగా అక్షరాలను సరైన క్రమంలో అమర్చండి.**

## పద్యం - భావం

**నిండు నదులు పాఱు నిల్చి గంభీరమై**
**వెఱ్ఱివాగు పాఱు వేగబొర్లి**
**అల్పుఁడాఁడు రీతి నధికుండు నాఁడునా?**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం :** గొప్పగొప్ప నదులు నిదానంగానూ, గంభీరంగానూ ప్రవహిస్తాయి. కానీ, చిన్నచిన్న వాగులు అతివేగంగా గట్లుదాటి పొర్లి ప్రవహిస్తాయి. అలాగే యోగ్యులు నిదానంగా, గంభీరంగా మాట్లాడుతారు. అల్పుడు ఎప్పుడూ ఏదో ఒకటి వాగుతూ ఉంటాడు.